న్యాయ నిర్ణేతలుగా లింగంపల్లి కృష్ణ, వేల్పుల సుధీర్

ఆదిలాబాద్‌టౌన్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం యువ ఉత్సవ్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మొబైల్ ఫొటోగ్రఫీ కాంపిటేషన్స్ నిర్వహించారు. దీంట్లో విద్యార్థులకు ప్రకృతి, చిత్తడి నేలలు, స్ట్రీట్ ఫొటోగ్రఫీలపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా జిల్లా కేంద్రానికి చెందిన వేల్పుల సుధీర్, వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగ్‌రామ్, పలువురు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



అనుదినం జనహితం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 26 మార్చి 2023

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-కౌటాల

తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సాయన్నను శనివారం బీఆర్ఎస్, మాలీ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి బసార్కర్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత్‌రావ్, సర్పంచులు శ్రీనివాస్, రత్నం సోమయ్య, మోర్లె రమేష్, ఉపసర్పంచ్ పసునూరి తిరుపతి, యువజన సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, సంతోష్, శ్రీనివాస్, బాపు పాల్గొన్నారు.



నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు

- యువతకు అసిస్టెంట్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ దిశానిర్దేశం
- డిగ్రీ కళాశాలలో ఘనంగా యువ ఉత్సవ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చదువుతోపాటు ఆసక్తి కలిగిన రంగాల్లో నైపుణ్యాలు మెరుగుపరుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ అన్నారు. శనివారం ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిక్షణ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు శిక్షణ నిమిత్తం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉందని, ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేసేలా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన తర్వాత జిల్లాకు తమ వంతుగా సహకారం అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆ బాధ్యతను నెరవేర్చాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. యువ ఉత్సవ్‌లో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సుశీల్ బడ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ జగ్‌రాం, అనిత, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీలో పోషణ పక్వాడ కార్యక్రమం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కేజీబీవి పాఠశాలలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన కుమారి కిషోర బాలికలకు సిరి ధాన్యాలపైన అవగాహన కల్పించారు. రక్తహీనత లేకుండా ఉండడానికి పిల్లలు మంచి ఆహారం తీసుకోవాలని, నేటి బాలలే రేపటి కాబోయే తల్లులని వివరించారు. విద్యార్థులు చిరుధాన్యాలు ఉపయోగించి తెలంగాణ పటాన్ని వేయడం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అపర్ణ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై శనివారం పీహెచ్‌సీలో బాలికలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలతోపాటు ఇతర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. న్యూట్రిషన్ పోషణ పదార్థాలు, తల్లులుగా ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు రక్తహీనతకు గురికాకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి, వైద్యుడు హరీష్‌కుమార్, ఏసీడీపీఓ నర్సమ్మ, సూపర్‌వైజర్ విజయ, ఉపాధ్యాయులు సుమలత, వినోద్‌రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు రమణ, మంజుల, పద్మ ధనలక్ష్మి, గంగమ్మ, కిశోర బాలికలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా శాఖ నాయకులు అన్నారు. ఈ విషయమై శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల మొదటి తేదీననే పెన్షన్లు చెల్లించాలన్నారు. న్యూ పెన్షన్ స్కీంను రద్దు పరచి పాత పెన్షన్ స్కీమును అమలు చేయాలన్నారు. పెన్షనర్లు పొందేది జీవనభృతి (పెన్షన్)పై ఆదాయపన్ను రద్దు చేయాలన్నారు. అలాగే సీనియర్ సిటిజన్లకు రైల్వే ఛార్జీలలో గతంలో ఇచ్చినట్లు 50శాతం రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో గౌరవ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, అధ్యక్షులు శశికాంత్, ప్రధాన కార్యదర్శి బాపురావ్, ఉపాధ్యక్షులు ఉమాకాంత్ పలువురు నాయకులు ఉన్నారు.

కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను సీఐటీయూ నాయకులు కోరారు. శుక్రవారం రాత్రి 5వ విడత ఇండ్ల పట్టాల పంపిణీకి కోసం పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్మికులకు కేటాయించిన క్వార్టర్లను వారికే ఇవ్వాలని, క్వార్టర్ లేని కార్మికులకు 250గజాల స్థలం కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన ప్రతినిధి బృందంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట్‌స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, అలవల సంజీవ్, అయిందాల శ్రీనివాస్, వడ్లకొండ శివ, లింగాల రమేష్, టి.శ్రీధర్, ఎ.అభిలాష్ ఉన్నారు.

వరదలొస్తే కేంద్రం ఎలాంటి సాయమూ చేయలేదు

- కార్మికుల వేతన సవరణకు మోకాలడ్డుతోంది
- ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుకు అప్పగిస్తోంది
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య
- మంచిర్యాల, బెల్లంపల్లిలో యాత్ర బృందానికి ఘన స్వాగతం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటీవల వర్షాకాలంలో మంచిర్యాలలోని ఆరు మండలాలు వరదలతో తీవ్రంగా ఇబ్బంది పడితే కేంద్రప్రభుత్వం విపత్తు నిధి నుంచి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. వరదలతో మంచిర్యాలకు రూ.7వేల కోట్ల నష్టం జరిగిందని వివరించారు. బొగ్గుగని కార్మికుల వేతన సవరణ చేయకుండా కేంద్రం మోకాలడ్డుపెడుతోందని విమర్శించారు. జనచైతన్య యాత్రలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ యాత్రకు మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు సంఘీభావం తెలిపారు. అంతకుముందు యాత్ర బృందానికి బెల్లంపల్లిలో పార్టీ నాయకులు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ తదితర సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం యాత్ర బృందం సభ్యులు బెల్లంపల్లిలో డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంచిర్యాలలో నిర్వహించిన బహిరంగ సభలో వీరయ్య మాట్లాడారు. తెలంగాణకు మణిహారంలా ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరించే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాకులను అప్పగించేందుకు టెండర్లు పిలిచిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ వరదలతో మంచిర్యాలకు నష్టం జరిగితే కేంద్రం ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని తెలిపారు. నల్లధనం తీసుకొస్తామని చెప్పి మోసం చేసిన ఆ పార్టీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఇన్‌ఛార్జి పి.ఆశయ్య మాట్లాడుతూ దేశంలో ఒకే మతం, ఒకే సంస్కృతి ఉండాలని మోడీ, షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ పాలనలో అచ్చేదిన్ రాలేదని చచ్చే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ బీజేపీ మతోన్మాదాన్ని అనుసరిస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బీజేపీ పప్పులు ఉడకవని స్పష్టం చేశారు.



బీజేపీ రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తోంది

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ డా.బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. జనచైతన్య యాత్ర బృందం శనివారం బెల్లంపల్లికి చేరుకోగా అక్కడ విలేకరులతో మాట్లాడారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేస్తూ ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. సింగరేణి బొగ్గు బావులను ప్రయివేటుకు అప్పగిస్తూ టెండర్లు పిలిచిందని రాష్ట్రం తమకు ఇవ్వాలని కోరినా కేంద్రం స్పందించలేదని గుర్తు చేశారు. కార్మికుల పీఎఫ్‌ను ప్రయివేటుకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డారు. రాహుల్‌గాంధీపై పార్లమెంటు సభ్యుడిగా అనర్హత వేస్తూ బరితెగించి నిర్ణయం తీసుకుందని తెలిపారు. పై కోర్టుకు తీర్పు కోసం కూడా వేచి చూడకుండా రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ప్రశ్నించే పార్టీలు, సంస్థలు, సంఘాలకు భద్రత లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఆయన వెంట రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మీ, అడివయ్య, స్కైలాబ్‌బాబు, వెంకటేశ్వర్లు, జగదీష్, పి.ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, అశోక్, ఎర్ర పున్నం, జిల్లా కమిటీ సభ్యులు రంజిత్, అశోక్, రాజారాం, శ్రీనివాస్ ఉన్నారు.





గ్రామపంచాయతీలకు అవార్డులు అభినందనీయం

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కార్-2023లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు అవార్డులు రావడం అభినందనీయమని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాజేశం, జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి జిల్లాస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 73 రాజ్యాంగ సవరణ ద్వారా ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు ఎన్నో అధికారాలు కల్పించాయన్నారు. 9 విభాగాలలో జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజల జీవన ప్రమాణం పెంచే విధంగా అందరూ సమిష్టిగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని 9 మండలాలలో 13 గ్రామపంచాయతీలకు 27 అవార్డులు అందజేయడం జరిగిందని తెలిపారు. జైనూర్ మండలంలో మార్లవాయి గ్రామపంచాయతీకి 5 విభాగాలలో, జంగాం గ్రామపంచాయతీకి 2 విభాగాలలో, దాబా గ్రామపంచాయతీకి 3 విభాగాలలో, సిర్పూర్(టి)మండలం వేంపల్లి గ్రామపంచాయతీకి 7విభాగాలలో, కౌటాల గ్రామపంచాయతీకి 2 విభాగాలలో, ఆసిఫాబాద్ మండలం అడ గ్రామపంచాయతీకి 1, సిర్పూర్-యు మండలంలోని మహగాం, పాములవాడ గ్రామపంచాయతీలకు 1 చొప్పున, వాంకిడి మండలంలోని బంబార డాబా గ్రామపంచాయతీ, కెరమెరి మండలం సాకర్‌కేడ్ గ్రామపంచాయతీ, లింగాపూర్ మండలం కొత్తపల్లి, రెబ్బెన మండలం నంబాల గ్రామపంచాయతీలకు జిల్లాస్థాయి అవార్డులు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, కార్యదర్శులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఎంపిపిలు విమలబాయి, విశ్వనాథ్, నానయ్య, జెడ్పిటిసిలు అరిగెల నాగేశ్వరరావు, కోవ అరుణ, సంతోష్, ఎంపీడీఓలు, ఎంపీఈఓలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - జైనూర్

ప్రతి ఒక్కరు చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్టు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఇందిరా అన్నారు. శనివారం మండలంలోని బూసిమెట్ట గ్రామ సమీపంలోని గురుకుల పాఠశాలలో 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పోషకాహారం, చిరుధాన్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, అందులో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి రోజూవారీ భోజనంలో చిరుధాన్యాలను వాడాలని సూచించారు. వీటి గురించి పిల్లలకు, గర్భవతులకు తెలియజేయాలన్నారు. వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి జాదవ్ హరిత, రెండో బహుమతి రాథోడ్ వనిత, మూడో బహుమతి తొడసం స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పెంటుబాయి, బూసిమెట్ట అంగన్‌వాడీ టీచర్ అనసూయ, అమృత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27న వారసంత వేలం

రెబ్బెన: మండలంలోని గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలోని వారసంతకు ఈ నెల 27న పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నట్టు కార్యదర్శి జలేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంలో ఎక్కువ పాట పాడిన వారికి పంచాయతీ నియమాలకు లోబడి వార సంత అప్పగిస్తామని తెలిపారు.

గోలేటి టౌన్‌షిప్‌లో సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ - రెబ్బెన

గోలేటి టౌన్‌షిప్‌లో సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం గోలేటిలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గోలేటి టౌన్‌షిప్‌లోని కార్మికుల క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. వేసవికాలం వచ్చినప్పటికీ స్విమ్మింగ్‌పూల్‌ను ఇప్పటివరకు ప్రారంభించలేదని, వెంటనే ప్రారంభించాలని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయడం లేదన్నారు. క్వార్టర్ల మరమ్మత్తుల కోసం దరఖాస్తు చేసుకొని ఆరు నెలలు గడిచినా మరమ్మత్తులు చేయడం లేదని, వెంటనే మరమ్మత్తులు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. చెత్తా చెదారం పేరుకుపోయి దోమలు, ఈగలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు. పందులు, కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాంకు సమ్మయ్య, రవీందర్, మహేందర్, బానోత్ కృష్ణ, కందుల తిరుపతి, కిరణ్, మేకర్తి విద్యాసాగర్, రాజేష్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ కూతురు వైష్ణవిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం పట్టణంలోని జెడ్పి బాలికల, బాలుర పాఠశాల, సెయింట్ జాన్స్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పరీక్షలకు అవసరమయ్యే సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరు మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జీఎస్ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఆకనపెల్లి సురేష్, కిరణ్, ఉప్పులపు సురేష్, రమేష్, వంశీ, శ్రీకాంత్, మూర్తి, ప్రకాష్, తిరుపతి, అశోక్, ఉదయ్, దినేష్, జగదీష్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నార్నూర్

ఐకెపి ఉద్యోగులందరికీ రాష్ట్రం ప్రభుత్వం పేస్కేల్ అమలు చేయడంతో శనివారం మండల కేంద్రంలో సెర్ప్ సిబ్బంది జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేస్కేల్ అమలు చేయడంతో సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, నాయకులు ప్రభాకర్, ఏపిఎం మైస రమేష్, తహసీల్దార్ మోతీరాం, సరస్వతి మహిళా మండలి అధ్యక్షురాలు సత్యశీలా, సంగీత, సిసిలు కిషన్, సంతోష్, శ్రీరామ్, రేవయ్య విఓఏలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా పవార్ ప్రవీణ్



నవతెలంగాణ-సిరికొండ

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా పవార్ ప్రవీణ్ నియమితులయ్యారు. శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ నియామక పత్రాన్ని అందజేశారు. తనపై ఉన్న నమ్మకంతో పార్టీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషంగా ఉందని, పార్టీకి తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ప్రవీణ్ తెలిపారు.

ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన సిలివేరి సత్తన్న(55) ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన సత్తన్న తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. శనివారం గోదావరిలో విగత జీవిగా తేలాడు. సంఘటన స్థలం ధర్మపురి మండల పరిధిలోకి రావడంతో అక్కడి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మీయ సమ్మేళనంపై సమీక్ష



నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి వచ్చే నెలలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 4న స్వర్ణ గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి మాధవ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పిటిసి రాజేశ్వర్‌రెడ్డి, అడెల్లి పోచమ్మ చైర్మన్ అయిటి చందు, మార్కెట్ చైర్మన్ ఆశ్రిత శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ ఏఎంసి చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అటవీ అధికారులకు కొండగొర్రె అప్పగింత

సారంగాపూర్ : మండలంలోని దుప్యాతండా గ్రామానికి చెందిన రైతు జాదవ్ సాయిరామ్ శనివారం తన పంట చేనులోకి అడవి కొండ గొర్రె పిల్ల వచ్చిందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీదేవికి సమాచారం ఇచ్చారు. గ్రామసర్పంచ్ ప్రహ్లాద్ సమక్షంలో రైతుకు దొరికిన కొండగొర్రెను అటవీ అధికారులకు అప్పగించారు. గొర్రె పిల్ల 15 రోజుల వయస్సు ఉన్నందున జిల్లా అటవీ కార్యాలయానికి తరలించినట్టు డివైఆర్ఓ శ్రీదేవి తెలిపారు. ఆమె వెంట ఎఫ్‌బిఓ రాజసింధు ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

ఖానాపూర్‌రూరల్ : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురు వ్యక్తులకు ఒక్కరోజు జైలు శిక్ష పడినట్టు ఎస్ఐ శంకర్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపి ప్రమాదాలకు గురి కావద్దని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే క్రమంలో పోలీసులకు పట్టుబడినట్లైతే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

వైద్య ఖర్చులకు స్నేహితుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఖానాపూర్

మండలంలోని రంగపేట్ గ్రామానికి చెందిన పోలాస రవి గత కొన్ని రోజులుగా గాంధీ ఆస్పత్రిలో



చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న స్నేహితులు వొడ్డేటి శ్రీనివాస్, మోటపలుకుల పోశెట్టి, గొర్రె రాజేందర్, గుండావేని మీనయ్య, గంట రమేష్, గోనె శంకర్‌లు విద్య ఖర్చులకోసం రూ.19 వేల నగదును పంపించారు. ఈ నగదును గ్రామంలోని తన స్నేహితులు సుధాకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హతా వేటు వేయడం ముమ్మాటికీ అప్రజాస్వామికమేనని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు దొడ్డికింది ముత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటి రోజుగా వర్ణించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం దురహంకారమేనని అన్నారు. పార్లమెంటు వ్యవస్థను సైతం కక్ష్య సాధింపు చర్యల కోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం దారుణమని మండిపడ్డారు. దేశ ప్రజలంతా రాహుల్ గాంధీ వైపే చూస్తున్నారని, ప్రజలు ఖచ్చితంగా బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ముధోల్

మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముధోల్ మండలంలోని గన్నోర మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గౌతమ్, ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డిని కోరారు. శనివారం ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. మండలంలోని వివిధ గ్రామంలో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వంటి పంటలను అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేశారని తెలిపారు. పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి రావడంతో బహిరంగ మార్కెట్‌లో పొద్దుతిరుగుడు పంటకు రూ.4500లు క్వింటాలుకు ధర పలకడంతో నష్టపోతున్నామని వాపోయారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే మద్దతు ధరతో పాటు రైతులకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే జిల్లా అధికారులకు ఫోన్ చేసి రైతుల సౌకర్యార్థం మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సైతం రైతుల సంక్షేమానికి పాటు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు అశోక్, రైతులు పాల్గొన్నారు.

నేరాల నిర్ధారణలో వైద్యుల పాత్ర ఎంతో కీలకం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేరాల నిర్ధారణలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని, కొన్ని కేసుల్లో వారు అందించే రిపోర్టుల ఆధారంగా నేరాలు రుజువవుతాయని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. పట్టణంలోని రిమ్స్ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో శనివారం డీఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో మెడికోలకు లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి హాజరై మెడికోలు, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత మాట్లాడుతూ చట్టాల పనితీరుపై వైద్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గానూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసుల కేసు నమోదు నుండి ప్రారంభమై కోర్టు తీర్పు వరకు అనేక అంశాలు ఉంటాయని, అందులో వైద్యులు అందించే రిపోర్టులు కీలకంగా మారతాయని అన్నారు. కొన్ని కేసుల్లో వైద్యుల రిపోర్టుల ఆధారంగానే తీర్పు వెలువడే అవకాశం ఉన్నందున ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా విధులు నిర్వహించాలని సూచించారు. న్యాయమూర్తులు మాధవి కృష్ణ, మంజుల, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, పీపీ రమణ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకంటాం

● తహసీల్దార్ శ్రీకాంత్

నవతెలంగాణ-దిలావర్‌పూర్

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుకను తరలించే వారు ట్రాక్టర్‌కు రూ.800, ఎడ్లబండికి రూ.200 చెల్లించి రశీదు తీసుకొని ఇసుక తరలించాలని అన్నారు. రశీదు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే మొదటి సారి పట్టుబడ్డ ట్రాక్టర్‌కు రూ.5వేలు, రెండవ సారి రూ.15వేలు జరిమానాతో పాటు ట్రాక్టర్‌ను జప్తు చేస్తామని తెలిపారు. ఇసుకను జేసీబీ యంత్రాలతో తోడి పట్టుబడితే మొదటి సారి రూ.50 వేలు, రెండవసారి రూ.లక్ష జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణుగోపాల్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ సంఘాల బలోపేతానికి కృషి

● జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్



నవతెలంగాణ-నార్నూర్

మహిళ సమైక్య సంఘాల బలోపేతాని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై వచ్చిన ట్రాక్టర్ చిన్న సన్నకారు రైతులకు వచ్చిన వ్యవసాయ పనిముట్లు మహిళా సంఘాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని మహిళ సంఘం సభ్యులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతు బాయి, తహసీల్దార్ అర్క మోతీరాం, నాయకులు కనక ప్రభాకర్, మండల మహిళ అధ్యక్షురాలు సత్యశీలా, ఏపీఎం మైస రమేష్, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

ఈర్ష్య, ద్వేషాలపై విజయానికి భక్తి అనివార్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మనుషులు తమలో ఉన్న ఈర్ష్య ద్వేషాలను జయించాలంటే ముందుగా వారిలో దైవభక్తి ఉండాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం దుర్గానగర్‌లోని దుర్గామాత ఆలయంలో కొనసాగుతున్న శతచండీయాగం మూడో రోజకు చేరుకుంది. ఈ యాగంలో ఎమ్మెల్యే జోగు రామన్న దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. దీనికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితుల సూచనల ప్రకారం యాగాన్ని పూర్తి చేసి వారి ఆశీర్వచనాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ ఆలయంలో చేపడుతున్న మహాయగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. లోక కళ్యానార్థం నిర్వహిస్తున్న మహాయగంలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

నేడు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రాక

నవతెలంగాణ-లక్ష్మణచాంద

నేడు మండలకేంద్రంలోని స్థానిక డీఎస్ఆర్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



నవతెలంగాణ-బాసర

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జీఎస్ గార్డెన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విఠల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రతీ కార్యకర్త కష్టపడాలని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి, పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానలకు పంట నష్టపోయిన రైతులకు పదివేల పరిహారాన్ని సీఎం కేసీఆర్ ప్రకటించారని తెలిపారు. బీదరెల్లికి చెందిన మహిళా కార్యకర్త గ్రామంలో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాగా కచ్చితంగా సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాసర సర్పంచ్ లక్ష్మణరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుదాకర్‌రెడ్డి, బిద్రెల్లి పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ రావు, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ రామారావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొర్వా శ్యామ్, మల్కన్నా యాదవ్ మల్లయ్య యాదవ్, ఎంపీటీసీలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉట్నూర్: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని పార్టీ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జీ గంగాధర్ గౌడ్ అన్నారు. మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఆయన రాకతో పార్టీ కార్యకర్తలు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని రకరకాల ప్రయాత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటి నుంచి గ్రామాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై వివరిస్తు ఉండాలని అన్నారు. కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు చేయకుండా పార్టీని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పక్ష పార్టీలు కేసీఆర్ ప్రభుత్వాన్ని నిందించిన రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. మోడీ పాలనకు చరమగీతం పాడేందుకు సీఎం కేసీఆర్ దేశంలో బీఆర్ఎస్ పార్టీని విస్తృత పరిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తగు కార్యచరణ రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్, శ్యాంపూర్ సర్పంచ్ మల్లిక, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ జాదవ్ శ్రీరాం నాయక్, వైస్ ఎంపీపీ బాలాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



17వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారం సర్వే నెంబర్ 72లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఆదివాసులకు ఇంటి పట్టాలు, తాగునీరు, కరెంటు సౌకర్యాలు, కల్పించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, కుమురం భీమ్ గూడ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారంతో 17వ రోజు చేరుకుందని తెలిపారు. తుడుం దెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఉయిక సంజీవ్ మాట్లాడుతూ కొంత మంది రాజకీయ పార్టీల నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ,రెవెన్యూ అధికారులు కలిసి కుమ్మక్కై ఆదివాసుల గుడిసెలు తొలగించే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కుట్రను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు గోడం రేణుక, కుమురం సూరు యువజన జిల్లా అధ్యక్షులు కుమ్ర రాజు, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిరా, ప్రదాన్ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్సెంగా తానాజీ, ఆదివాసీ నాయకులు మెస్రం శంకర్, కొలాం సంఘం నాయకులు సిడం నాగుబాయి, మహిళా సంఘం నాయకులు ఆత్రం నాగుబాయి, మహిళా సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షురాలు మెస్రం గంగాదేవి, కొట్నాక్ రాంసావ్, సోయం భీంరావు, గణేష్, కుమురం భీమ్‌గూడ నిర్వాహణ కమిటీ ప్రజలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

బీసీ హాస్టల్ డైలీ వేజెస్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ పెండింగ్‌లోని వేతనాలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ హాస్టల్స్ డైలీ వేజెస్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ గత 7 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు. చాలిచాలని వేతనంతో పని చేస్తున్నారని అన్నారు. ఏ ఒక నెల కూడా సరిగా వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి 3 నెలల ఒక సారి వేతనం చెల్లిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 9 నెలల వేతనం పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. కనీస వేతనం జీఓ 60 ప్రకారం రూ.15వేల 600 చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం బీసీ హాస్టల్ డైలీ వేజెస్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మెన సురేష్, ఉపాధ్యక్షులుగా అజార్, నర్సవ్వ, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ భీమ్ రావు, సహాయ కార్యదర్శిలుగా విద్య, భాస్కర్, కోశాధికారిగా రమేష్, కమిటీ సభ్యులుగా బీ.సుజాత, గంగామణి, ఫిరోజ్ ఖాన్, అనురాధ, పుష్ప. జైశ్రీ, సరస్వతి, విజయ, దేవిదాస్, పోసాని, పూర్ణచందర్, లక్ష్మీ, ఇస్మాల్‌ను ఎన్నుకున్నారు.



పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

● కమిషనర్ తీరుపై సభ్యుల ఆగ్రహం



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల వేతనాల చెల్లింపులకు సంబంధించి శనివారం కమిషనర్, కౌన్సిలర్లకు మధ్యన రగడ చోటు చేసుకుంది. కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాల పరిస్థితి ఏమిటని పలువురు కౌన్సిలర్లు కమీషనర్‌ను నిలదీశారు. దీంతో సహనం కోల్పోయిన కమీషనర్ పాలక వర్గసభ్యులే తమకు సంబంధించిన ఇంటి పన్నులను సక్రమంగా చెల్లించనప్పుడు, కార్మికులకు వేతనాలు సకాలంలో ఎలా చెల్లించగలమని ఎదురు ప్రశ్నించారు. దీంతో కమీషనర్ వ్యవహారశైలిపై సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానికుడైన కమీషనర్ తన ఇంటి పన్ను బకాయి ఉన్న విషయాన్ని సభ్యులు లేవనెత్తారు. ఈ క్రమంలో కౌన్సిలర్లు, కమీషనర్ మధ్యన కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. చైర్మెన్ అంకం రాజేందర్ కల్పించుకొని ఇరువురికి సర్దిచెప్పారు. కార్మికులకు ఈ నెలకు సంబంధించిన వేతనం డబ్బులను చెల్లిస్తామని తెలియజేశారు.

పాత బకాయిలు ఇవ్వాల్సి ఉంది : కమీషనర్ ..

తాను విధుల్లో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతినెల క్రమం తప్పకుండా కార్మికులకు వేతనాలు ఇచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ రత్నాకర్ రావు తెలిపారు. ఏడాది కింద పేరుకు పోయిన రెండునెలల కార్మికుల వేతనాలు పరంపరగా గతం నుంచి చెల్లించకుండా బకాయిగా మిగిలి పోయిందని, ప్రభుత్వం నుంచి నిధులు రాగానే చెల్లిస్తామని వివరించారు.

కమీషనర్‌ను తొలగించాలని సభ్యుల వినతి..

కమీషనర్ తన విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్ల పట్టణంలో సమస్యలు పేరుకు పోతున్నాయని కౌన్సిలర్లు చైర్మెన్‌కు వినతిపత్రం అందజేశారు. కమీషనర్‌ను తొలగించి పట్టణ ప్రజలకు మేలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్, ఖలీల్, ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, కౌన్సిలర్లు కావలి సంతోష్,, తొంటి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు కిషోర్, బీఆర్ఎస్ నాయకులు పరిమి సురేష్, జన్నారపు శంకర్, బీజేపీ నాయకుడు నాయిని సంతోష్ ఉన్నారు.

తపాల బీమా ఎంతో లాభదాయకం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

తపాల జీవిత బీమా ఎంతో లాభదాయకమని తపాల ఇన్స్‌పెక్టర్ సుజిత్ అన్నారు. శనివారం మండలంలోని రామాయి గ్రామంలో తపాల శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తపాల ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఈ నెల 15 నుండి 31 వరకు తపాలా బీమా పాలసీల మేళా నిర్వహిస్తోందని అన్నారు. తపాల శాఖ అందిస్తున్న సుకన్య సమృద్ధి, రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ ఖాతా, జీవిత బీమా పథకాల విశిష్టతను ప్రజలకు వివరిస్తూ ఖాతాలను, పాలసీలను పొందారు. పోస్ట్ ద్వారా భద్రాచలం సీతారాముల వారి కళ్యాణ తలంబ్రాలు తపాలా శాఖ ద్వారా భక్తుల సౌకర్యార్థం భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు కేవలం రూ.150లకే ఇంటికి బట్వాడా చేస్తుందని తెలిపారు. ఈ నెల 28లోపు సమీప బీపీఎం వివరాలు అందిస్తే, కళ్యాణం జరిగిన తర్వాత తలంబ్రాలు స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్ల విఠల్. ఎంఓ భగత్, స్థానిక బీపీఎంలో విష్ణు, గోదావరి, రాజేశ్వర్, సుభాష్ గౌడ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పార్‌పెల్లి ఉన్నత పాఠశాలలో శనివారం పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చిరుధాన్యాలతో చేసిన పోషక ఆహారం ప్రాముఖ్యత గురించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి వివరించారు. ప్రతీ రోజు చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. చిరుధాన్యాల గురించి ప్రదర్శన రూపంలో విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కళ్యాణి గోవర్ధన్, పంచాయతీ సిబ్బంది, అధ్యాపకులు, అంగన్‌వాడీ సిబ్బంది విజయ, సునీత, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణ పనుల పరిశీలన

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పట్టణ సుందరీకరణ పనులను శనివారం మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ పరిశీలించారు. ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులు తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో పనుల పురోగతిని పరిశీలించారు. వినాయక్ చౌక్, అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్‌లో జరుగుతున్న పనులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ పట్టణ వాసులకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పించడంతో పాటు సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. అందులో భాగంగానే కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే ప్రధాన కూడళ్ల సుందరీకరణ పూర్తి కానుందని వెల్లడించారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ తిరుపతి, ఎస్సై నరేందర్ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-నార్నూర్

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇన్‌చార్జి సీడీపీఓ ఉమా అన్నారు. పోషణ పక్షోత్సవంలో భాగంగా గాదిగూడ మండల కేంద్రంలోని కేజీబీవీ, మినీ గురుకులం పాఠశాలలో విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించి చేతులను పరిశుభ్రం చేయించారు. విద్యార్థినులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు నైతం లక్ష్మి, దురే వందన, దీపిక పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, కేజీబీవీ ఎస్ఓ ప్రియాంక పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 29న జాబ్ మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 29న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జలగం అనిత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన హెటిరో డ్రగ్స్ కంపెనీ వారు కళాశాల ప్రాంగణంలో ఉదయం 10:30 గంటల నుంచి జూనియర్ కెమిస్ట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులు అర్హులని అన్నారు. బీకామ్, బీసీఏ, బీఎస్సీ (కెమిస్ట్రీ) చదివిన విద్యార్థులు రెస్యూమ్, సర్టిఫికెట్స్ జీరాక్స్ అలాగే రెండు ఫోటోలతో కళాశాలలో జరిగే జాబ్ మేళకు హాజరు కావాలని అన్నారు. సందేహాలకు 9885762227 నెంబరుకు సంప్రదించాలని సూచించారు.

గోదావరి తీరంలో గంగపుత్రుల శ్రమదానం

నవతెలంగాణ-బాసర

పవిత్ర గోదావరి నది తీరం వద్ద శనివారం గంగపుత్రులు శ్రమదానం నిర్వహించారు. ఒకటవ ఘాట్ నుండి రెండవ ఘాట్ వరకు నదిలో పేరుకపోయిన పూడిక మట్టిని, నది మెట్లపై ఉన్న చెత్తాచెదారాన్ని గంగపుత్ర సంఘ సభ్యులు తొలగించారు. పుణ్య స్థానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి నెలలో ఒకరోజు శ్రమదానం నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సభ్యులు మొనాజీ, గంగాధర్, సాయి, సతీష్ పాల్గొన్నారు.

ఐటి సోషల్ మీడియా కన్వీనర్‌గా నల్లోల్ల ఆనంద్

నవతెలంగాణ-దిలవర్‌పూర్

నిర్మల్ జిల్లా బీజేపీ అసెంబ్లీ ఐటి సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని రాంపూర్ అనుబంధ గ్రామమైన నసీరాబాద్‌కు చెందిన నల్లోల ఆనంద్, కో కన్వీనర్‌గా శేఖర్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ నరేష్ చౌబే శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియామకానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, నిర్మల్ బీజేపీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంటర్ పరీక్షల్లో 836 మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం (ఫిజిక్స్, ఎకనామిక్స్) పరీక్షకు 836 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ కుమార్ పేర్కొన్నారు. మొత్తం 10,775 మందికి గాను 9,939 మంది విద్యార్థులు హాజరయ్యారు.

విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలి : ఎన్డీఆర్ఎఫ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విపత్తులు ఎదురైన వేళ సమయస్ఫూర్తితో స్పందిస్తే బాధితుల ప్రాణాలు కాపాడవచ్చని ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ సుజిత్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆదిలాబాద్‌లోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎన్సీసీ కాడేట్లు, ఆయా కళాశాలల విద్యార్థులకు విపత్తుల సమయంలో ఏ విధంగా వ్యవహరించాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఇటీవల ఎక్కువగా వస్తున్న గుండె పోట్ల సమయంలో బాధితుల ప్రాణాలు కాపాడడానికి తక్షణం స్పందించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ సబ్ ఇన్స్‌పెక్టర్ నరేందర్, ఎన్సీసీ అధికారులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 26 మార్చి 2023

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని కేజీబీవీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం భారత జాతీయ ఆయుష్ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యుడు నారాయణరావు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు హెల్త్ కిట్స్ అందజేశారు. బ్రహ్మీ చూర్ణము, రాగి లడ్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మీ చూర్ణము మెదడు చురుగ్గా పనిచేయడానికి పనిచేస్తుందని, రాగి లడ్డూలు శారీరకంగా దృఢంగా ఉండడానికి పనిచేస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు హెల్త్ కార్డును అందించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాణి పాల్గొన్నారు.

ఆర్కేసీహెచ్‌పీ గని కార్మికులకు జీఎం అభినందన

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆర్కేసీహెచ్‌పీ గని కార్మికులు బొగ్గు రవాణాలో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించినందుకు మందమర్రి జీఎం చింతల శ్రీనివాస్ కార్మికులను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా జీఎం సింగరేణి, జై సీహెచ్‌పీ ముఖచిత్రాలని ఆవిష్కరించి మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్కే సిహెచ్‌పీకి నిర్దేశించిన లక్ష్యం 33 లక్షల 2 వేల టన్నులను అధిగమించి వారం రోజుల ముందుగా 33 లక్షల 20 వేల టన్నుల బొగ్గును రవాణా చేశారని తెలిపారు. నిర్దేశించిన గడువు కు వారం రోజుల ముందుగానే సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల కృషివలన సునాయాసంగా లక్ష్యాన్ని అధిగమించినందుకు కార్మికులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ టూ జీఎం ఓదెలు, ఏజీఎం ఎం.నాగరాజు, డీజీఎం బాలాజీ భగవతి ఝా, డీవైఎస్ఈ చంద్రమౌళి, అశోక్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు అక్బర్‌అలీ, సంజీవ్, టీబీజీకేఎస్ నాయకులు శంకర్రావు, రమేష్ పాల్గొన్నారు.

హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఏఓ రఫత్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 27వ తేదీన చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్లు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 కిలోలకు మించిన బరువులు నిషేధించాలన్నారు. పనిగంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ గోదాంలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం చేపడుతున్న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజేందర్, మండలాల నాయకులు పెరుగు విఠల్, సతయ్య, బిక్కు, సందీప్, సంజీవ్, శ్రావణ్, బాలు, రాజేశం, సుధాకర్, సాగర్, దదాజి, పురన్ సాధు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని పొన్కల్, అక్కపెల్లిగుడ, గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గాన్ని, ఆ గ్రామాల వ్యవస్థాపకులు రాష్ట్ర గల్ఫ్ సంక్షేమ సమితి ఇన్‌ఛార్జి ఎరుకల రాజు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎరుకల రమేష్‌గౌడ్, అధ్యక్షులుగా ఖాదర్‌ఖాన్, ఇన్‌ఛార్జిగా తల్లపెల్లి రాజేష్, ఉపాధ్యక్షులుగా హైమద్ పాషా, భూతం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రిపెల్లి అంజయ్య, ఎరుకల అంజగౌడ్, ప్రధాన కార్యదర్శి లింగం అంజన్న, జూనుగురి లక్ష్మణ్, బోంతల లక్ష్మణ్, కోశాధికారి దుమల్ల ఎల్లయ్యరెడ్డి, కార్యదర్శి జంగం తిరుపతి, సమీర్, దుమల్ల లింగన్న, నల్లూరి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి గుండారపు రాజేష్, సాదిక్ బాబా, అధికార ప్రతినిధి హబీబ్, మేడిషెట్టి రవికుమార్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా కట్లకుంట గంగన్న, సాదిక్, ముఖ్య సలహాదారులుగా బావండ్ల హేమంత చారి, కొండా గోపాల్, ఉప్పు వేణు, మహ్మద్ షకీర్, గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్, సలహాదారులుగా సింహరాజు కిరణ్, కలీమ్, గుండా శ్రీనివాస్, శేకర్, సిహ్మరాజు, ముత్తంగి మహేష్, కార్యవర్గ సభ్యులు మామిడి శంకర్, దుమల్ల పోషం, గుర్రాల సాయి, గంగు నర్సయ్య, పోషమల్లు, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

- జడ్పీ చైర్పర్సన్ కోవ లక్ష్మి
- నాన్ ఓవెన్ సంచుల తయారీ మిషనరీ ప్రారంభం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి సాధించాలని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నాన్ ఓవెన్ సంచుల తయారీ మిషనరీని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్, ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్ ఓవెన్ సంచల తయారీతో మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఇప్పటికే మహిళా సంఘాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలు ఇతర జిల్లాలకు ఆదర్శప్రాయంగా నిలవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజంలో మహిళా సంఘాలు ముందుండాలన్నారు. నాన్ ఓవెన్ సంచుల తయారీ సమృద్ధిగా చేసి జిల్లాలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఏపీడీ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, ఆసిఫాబాద్ అధ్యక్షురాలు సౌజన్య, డీపీఎం యాదగిరి, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నస్పూర్ : పదవ వేజ్ బోర్డు పరిధిలో జులై1వ తేదీ 2016 అమలు తర్వాత రిటైర్డ్ అయిన, అన్ఫిట్ అయిన, మరణించిన (ఎన్సిడబ్ల్యూఏ) ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్ స్కీమ్‌లో డబ్బులు రికవరీ అయినవారు, బ్యాలెన్స్ డబ్బులు చెల్లించాల్సిన వారు అనివార్య కారణాలవల్ల దరఖాస్తు చేసుకోని వారికి చివరి అవకాశంగా ఈనెల మార్చి 31వ తేదీ 2023 వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నట్లు డీజీఎం పర్సనల్ అరవింద రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులను సంబంధిత గనులు, డిపార్ట్‌మెంట్‌లో సంక్షేమ అధికారిని లేదా ఆఫీసు సిబ్బందిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కౌటాల తహసీల్దార్‌గా సాయన్న

నవతెలంగాణ-కౌటాల

కౌటాల తహసీల్దార్‌గా సాయన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎండీ మునావర్ శరీఫ్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కెరమెరి తహసీల్దార్‌గా పనిచేసిన సాయన్న బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మండల ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

21 జీపీలకు అవార్డు రావడం అభినందనీయం

- మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-హాజీపూర్



జాతీయ పంచాయతీ అవార్డు కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుండి 21 గ్రామపంచాయతీలు అవార్డులు పొందడం అభినందనీయమని మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పటేల్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో 9 విభాగాలలో ఉత్తమ ప్రగతి సాధించిన గ్రామపంచాయతీలకు మొదటి, రెండవ, మూడవ ప్రాధాన్యత క్రమము అనుసరించి అవార్డ్‌లు అందించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమంలో భాగంగా 9 విభాగాలలో ఉత్తమ ప్రగతి సాధించి జిల్లా నుండి ఎంపికైన 21 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో జిల్లాలోని గ్రామపంచాయతీలను ప్రగతి పథంలో ముందుంచి మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మంచిర్యాల, బెల్లంపల్లి డీఎల్‌పీఓ టి.ప్రభాకర్‌రావు, ఎ.ఫణిందర్‌రావు, పాల్గొన్నారు.

జన్నారం : మండలంలోని పొన్కల్, లింగయ్యపల్లె గ్రామపంచాయతీలకు జిల్లాస్థాయి అవార్డులు ప్రశంస పత్రాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ సంతోష్‌నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పటేల్ గార్డెన్‌లో ఆయా గ్రామాల సర్పంచులు, జక్కు భూమేష్, బోర్లకుంట లావణ్య రాజలింగు, కార్యదర్శులు అవార్డులను స్వీకరించారు. మౌలిక సౌకర్యాల కల్పనలో మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీకి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలవగా, మహిళా సాధికారతలో లింగాయపల్లి మూడో స్థానంలో నిలిచిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మీ, జన్నారం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ఎంపీడీఓ అరుణారాణి పీఓపీఆర్డీ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ కుకటికారి శివాజీ పాల్గొన్నారు.

కౌటాల : ధీన దయాల్ పథకం లో కౌటాల గ్రామపంచాయతీ ఎన్నిక కావడంతో శనివారం జిల్లా కేంద్రంలో సర్పంచ్ వోజ్జల మౌనిష్‌ను జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బొర్కాడే హెమవంత్ సహాదేవరావ్‌లు సన్మానించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ అవార్డు పొందడం నాపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందెలా కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు.

తాండూర్ : మండలం గోపాల్‌నగర్ పంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ వికాస్ పురస్కారాలలో జిల్లాలో మూడవ స్థానం లభించింది. గ్రామపంచాయతీ అభివద్ధికి తోడ్పాటు నందించినందుకు సర్పంచ్ గజ్జల ఐక్కమ్మ పంచాయతీ సెక్రటరీ వసంతలను జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ శనివారం సన్మానించారు.

కాసిపేట : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి, కోమటిచేను గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయి. మంచిర్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, అడిషనల్ కలెక్టర్ రాహుల్, జిల్లా అధికారుల చేతుల మీదుగా జిల్లా మొదటి బహుమతిని ముత్యంపల్లి సర్పంచ్ ఆడె బాదు, కార్యదర్శి మేఘన, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి అవార్డులను స్వీకరించారు. సామాజిక భద్రత కలిగిన గ్రామ పంచాయతీ విభాగంలో జిల్లా స్థాయిలో రెండో బహుమతిగా కోమటిచేను సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్, కార్యదర్శి, ఉదయ్ అవార్డులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు. ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.

'సీపీఆర్ ద్వారా ప్రాణం కాపాడొచ్చు'

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సి.పి.ఆర్ చేయడం ద్వారా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలు కాపాడవచ్చని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన సీపీఆర్ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ అనంతరం చాలామంది గుండెపోటుతో మృతి చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుండెపోటు కారణంగా అకస్మాత్తుగా క్రింద పడిపోయిన వ్యక్తి ఛాతి మధ్యలో చేతులతో ప్రెస్ చేయడం ద్వారా ఆ వ్యక్తి తిరిగి స్పృహలో వచ్చేలాగా చేస్తుందన్నారు. సీపీఆర్ చేయడం ప్రతి వ్యక్తి నేర్చుకోవలసిన అవసరం ఉందని, గుండె నొప్పికి గురైన వారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు ఎంపీడీఓలు, సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

హాజీపూర్ : ఇటీవల వయోబేధం లేకుండా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్నారని ఇలాంటి ఆపత్కాల సమయంలో నిర్వహించే సీపీఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని మంచిర్యాల కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు బాదావత్ సంతోశ్ సూచించారు. శనివారం హాజీపూర్ మండలం వేంపల్లిలోని పద్మావతి గార్డెన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీపీఆర్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి పెద్దల వరకు కూడా ఒక్కసారిగా గుండెపోటుకు గురవుతూ కుప్పకూలిపోతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఇలా ఒక్కసారిగా గుండెపోటుకు గురైన వారిని గమనిస్తే వెంటనే జరిపే సీపీఆర్ ద్వారా ప్రాణం పోకుండా కాపాడవచ్చన్నారు. సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహణ కలిగి ఉండాలని, సీపీఆర్ శిక్షణతో కొంతమేరకైనా గుండెపోటు మరణాలను తగ్గించవచ్చని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సీపీఆర్ శిక్షకుడు రమణ ఉదాహరణలతో వివరిస్తూ అవగాహన కలిపించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూధన్నాయక్, ఆర్డీఓలు వేణు, శ్యామలాదేవి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇత్యాల కిషన్, కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ దేశపాండే, ఉపాధ్యక్షుడు మధుసూధన్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చందూరి మహేందర్, కోశాధికారి పడాల రవీందర్ పాల్గొన్నారు.



టీబీజీకేఎస్, ఏఐటీయూసీలకు బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-నస్పూర్



కార్మికులకు ద్రోహం చేసిన టీబీజీకేఎస్, ఏఐటీయూసీలకు రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు బుద్ధి చెప్పాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం ఆర్కే5 గనిలో ఫిట్ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1998 నుండి 2018 వరకు ఆరుసార్లు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ మూడుసార్లు, టీబీజీకేఎస్ రెండుసార్లు అధికారంలో ఉన్న కాలంలోనే సింగరేణిలో అండర్ గ్రౌండ్ బొగ్గు బావులు మూతపడడం, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం, గోల్డెన్ షేక్ హ్యాండ్ స్కీం పేరుతో లక్ష 16 వేల మంది కార్మికులు 70 వేలకు తగ్గిపోవడం జరిగిందని, నాగాల పేరుతో సంవత్సరంలో 100 మాస్టర్లు చేసిన కార్మికులతో పాటు గైర్హాజరు పేరుతో 12,000 మంది కార్మికులను అక్రమంగా డిస్మిస్ చేశారన్నారు. హామీలు ఇచ్చి విస్మరించిన టీబీజీకేఎస్, ఏఐటీయూసీ సంఘాలను వచ్చే గుర్తింపు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల ఎజెండానే తమ హెచ్ఎంఎస్ ఎజెండాగా భావించి నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్న హెచ్ఎంఎస్ సంఘానికి ఒక అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు జీవన్ జోయల్, హెచ్ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షుడు జక్కుల నారాయణ, బ్రాంచ్ కార్యదర్శి తిప్పారపు సారయ్య, ఫిట్ కార్యదర్శి బానోతు శ్రీనివాస్, సెంట్రల్ ఆర్గనైజర్ దుర్గం లక్ష్మణ్ ఏరియా గనుల ఫిట్ కార్యదర్శులు రేగుంట సందీప్, స్వర్ణ కిరణ్‌రెడ్డి, నవీన్, నామాల శ్రీనివాస్, యువ కార్మిక నాయకులు సాయి, వెంకటేశ్వర్లు, నాతానిల్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-జన్నారం



ఇటీవల కురిసిన అకాల వర్షానికి మండలంలోని తపాలాపూర్, తిమ్మాపూర్ గ్రామలలో వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. శనివారం దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటను పరిశీలించి రైతుల నుండి వివరాలను సేకరించారు. పంట నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి నివేదిక తయారు చసి అధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్, చింతగూడ పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజయ్ ధర్మ, డైరెక్టర్ జగన్, ఏఈఓలు సాయి, మౌనిక పాల్గొన్నారు.

ఆర్కే-7 గనిలో హెల్మెట్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గనిపై శనివారం గని మేనేజర్ సాయిప్రసాద్ కార్మికులకు హెల్మెట్ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నుండి విధులకు హాజరయ్యే కార్మికులు తప్పనిసరిగా బైకులపై హెల్మెట్లు ధరించాలని, కారులో ప్రయాణం చేసేటప్పుడు కూడా సీటు బెల్టు ధరించాలని కార్మికులకు సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి వ్యక్తిగత రక్షణ ముఖ్యమని ఇంటి వద్ద మన కుటుంబ సభ్యులు మన గురించి వేచి చూస్తారని హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల చాలామంది ప్రమాదం నుండి బయటపడే అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రక్షణ అధికారి రవిశంకర్, అండర్ మేనేజర్లు రవీందర్, వెంకట్‌రామ్, రవి తేజ, ఇంజనీర్లు సుధీర్, రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ సమావేశాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కోరారు. శనివారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ బాడి సమావేశంలో భాగంగా ఇందారం ఎక్స్ రోడ్ నుండి సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీ ఉంటుందని, అనంతరం నస్పూర్ కాలనీలోని న్యూ కమిటీ హాల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి, జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య హాజరవుతారని తెలిపారు. ఈ సభకు కార్యకర్తలు, ప్రజలు అభిమానులు, రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్, బ్రాంచి కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, సీపీఐ నాయకులు రాంపెల్లి రాజం, శఠగోపం కిష్టయ్య, రాచకట్ల మదునయ్య, చీర్లా ముకుందంరెడ్డి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ బాడీ సమావేశం పోస్టర్లను ఆ పార్టీ నాయకులు శనివారం స్థానిక ఐబీ విశ్రాంత భవన్‌లో విడుదల చేశారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నస్పూర్ న్యూ కమిటీ హాల్ గ్రౌండ్‌లో సమావేశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మేదరి దేవవరం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, గిరిజన నాయకులు కుర్ర అంజి, ఆకుల రామన్న, ఆటో యూనియన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు లింగంపల్లి భానుచందర్, సత్తన్న, బైరి రాజన్న పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ఆహార పదార్థాలకు సంబంధించిన వ్యాపారాల నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఇన్‌ఛార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి తరియా నాయక్ సూచించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని పలు కిరాణా షాపులు, హోటళ్లను తనిఖీ చేశారు. జిల్లాలో వందల సంఖ్యలోనే హోటళు ,, బేకరీలు, కిరాణాషాపులు, స్వీట్స్ షాపులు, రెస్టారెంట్లు ఉన్నా, లైసెన్సులు మాత్రం పరిమిత సంఖ్యలో ఉన్నట్లు తెలిపారు. యజమానులు విధిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్సు తీసుకోవాలని సూచించారు. నాణ్యత పరిశీలనకై పలు సాంపిల్లను సేకరించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో వినియోగదారులు తమ ఫిర్యాదులను 9676974565 నెంబర్‌కు తెలియజేయాలన్నారు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ ఏజెడ్ ఖాన్ ఉన్నారు.

సీహెచ్‌పీలో టీబీజీకేఎస్ అలయ్ బలయ్



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా కాల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఉద్యోగులతో టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు దీకొండ అన్నయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చాట్ల అశోక్, జీఎం కమిటీ నాయకులు వై.కాశీరావు ఆధ్వర్యంలో అలైబలై కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌పీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డస్ట్ అరికట్టడానికి యాజమాన్యం చేపట్టిన చర్యలు శూన్యమని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గోదావరి పైపులైను నీటి వసతి సీహెచ్‌పీకి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనందున నీటి కొరత ఏర్పడుతుందని, వెంటనే ఆ సమస్యను తీర్చాలని కోరారు. ఆర్‌సీ-1, ఆర్‌సీ-2 ఫ్లోఫీడర్ వద్ద తీవ్రమైన దుమ్ముతో గాలి లేక ఊపిరి ఆడక ఉద్యోగులు సతమతం అవుతున్నారని, అక్కడ ఎగ్జిస్ట్ ఫ్యాన్ ఏర్పటు చేయలన్నారు. ఈ విషయమై పలు సార్లు విన్న వించుకున్నప్పటికి, తనిఖీలకు వచ్చిన ఉన్నతాధికారులు ఆదేశాలు ఉన్నప్పటికీ సీహెచ్‌పీ ఇంజనీరు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అడ్డు శ్రీనివాస్, కే.శ్రీనివాసచారి, అరకాల శ్రీనివాస్, మూతె రాజలింగు, తిరుపతిరెడ్డి, అశోక్ రెడ్డి, శనిగారపురవి, శంకర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని కలమడుగులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్ధన్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం ఉదయం 11 గంటలకు కలమడుగు గ్రామంలో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరవుతున్నారని తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ - సిర్పూర్(టీ)

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తోందని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని వేంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గర్భవతులకు, బాలింతలకు, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.



చిన్నారికి చేయూత

రెబ్బెన : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి స్పందనకు ప్యాక్స్ వైస్ చైర్మన్ రంగు మహేష్ రూ.11వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని పాసిగాం గ్రామానికి చెందిన మోర్లె తులసీరాం-సంధ్య దంపతుల కుమార్తె మోర్లె స్పందన(19నెలలు) కొన్ని రోజుల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. ఆస్పత్రి ఖర్చులకు రూ.20 లక్షలు అవుతాయని వైద్యులు తెలియజేయగా ఈ విషయం తెలుసుకున్న రెబ్బెన గ్రామానికి చెందిన ప్యాక్స్ వైస్ చైర్మన్ రంగు మహేష్ తన కుమార్తె జన్మదినం సందర్భంగా శనివారం ఆర్థిక సాయం అందజేశారు.



ఆదిలాబాద్ ఎంపీడీఓ శివ్‌లాల్ అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



ఆదిలాబాద్ ఎంపీడీఓ శివ్‌లాల్(56) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదిలాబాద్ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఆయన గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నడు క్యాన్సర్ సంబంధించిన ఆపరేషన్ కూడ చేయించుకున్నప్పటికీ నయం కాలేదు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తన స్వగ్రామం జన్నారం మండలంలోని రూప్‌నాయక్ తండాలో ఉదయం కన్నుమూశారు. సమాచారం అందుక్ను సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు పలువురు అంత్యక్రియలకు హజరై, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

జన చైతన్య యాత్రకు వీడ్కోలు

నవతెలంగాణ - రెబ్బెన

సీపీఐ(ఎం) రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జన చైతన్య యాత్ర శుక్రవారం జిల్లాలో పర్యటించింది. శనివారం జిల్లా నుండి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్య పరచడానికి జన చైతన్య యాత్ర చేపడుతున్నామన్నారు. మోడీ, అమిత్‌షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు ఖర్చుపెడుతూ ప్రజలపై భారం మోపుతూ 23కోట్ల మందిని పేదలుగా చేశారన్నారు. 2014లో రూ.410 ఉన్న వంటగ్యాస్ ధర నేడు రూ.1150 పెరిగిందన్నారు. మోడీ జల్లెడతో నీళ్లు తెచ్చి అందరి దాహం తీర్చుతానని ప్రజలను నమ్మిస్తున్నారన్నారు. ప్రపంచ మానవాభివృద్ధి ఆకలి సూచికలో దేశం 141 స్థానానికి దిగజార్చిందన్నారు. జన చైతన్య యాత్ర ద్వారా ప్రజలను ఐక్యం చేయడానికి ఈ నెల 29న హైదరాబాద్‌లో ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు జిల్లాలోని ప్రజానీకం పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు అల్లూరి లోకేష్, గొడిసెల కార్తీక్, శ్రీనివాస్, రాజేందర్, ముంజం ఆనంద్, కుమార్, అశోక్, నాయకులు ఓదెలు, చాపిడి పురుషోత్తం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ - దహెగాం

మండలంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంతోష్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బండ కృష్ణమూర్తి పరిశీలించారు. ఐనం, బీబ్రా, కొత్మీర్, రాళ్లగూడ తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న రోడ్లను పరిశీలించి రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎలుములె జయేందర్, రత్నం మధుకర్, పంచాయతీ కార్యదర్శులు వంశీ, సౌమ్య, నాయకులు షేక్ హుస్సేన్, రాంటెంకి మల్లేష్, అంజన్న, అజయ్, అంజి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని బీరువా దగ్ధం

నవతెలంగాణ - దహెగాం

మండలంలోని కొత్మీర్ గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దేవునూరి తిరుపతి ఇంటిలో బీరువాతో పాటు విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.20వేల నగదు, బంగారం, వెండి ఆభరణాలతో పాటు కట్టుబట్టలన్నీ కాలిబూడిదయ్యాయి. సంఘటన స్థలాన్ని తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ పరిశీలించారు. రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంతోష్‌గౌడ్ బాధితుడిని పరామర్శించి విషయాన్ని ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు తెలిపారు. కలెక్టర్‌తో మాట్లాడి బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చినట్టు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్యతో పాటు సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బండ కృష్ణమూర్తి, నాయకులు షేక్ హుస్సేన్ బాధితుడిని పరామర్శించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి, సంజీవనగర్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గల గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించినట్టు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హసీనా తెలిపారు. రక్త పరీక్షల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న వారికి ఐరన్ మాత్రలు ఇచ్చి ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

26న సీపీఐ ఉమ్మడి జిల్లా సమావేశం

నవతెలంగాణ - రెబ్బెన

సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశాన్ని ఈ నెల 26న మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్నట్టు సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్ తెలిపారు. సమావేశానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం గోలేటిలోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ ఉమ్మడి జిల్లా సమావేశానికి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు శ్రీకారాం చుడుతామన్నారు. సమావేశానికి మండల నాయకులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిల్ల నర్సయ్య, సీపీఐ నాయకులు శ్రీనివాస్‌రావు, రాకేష్, రమేష్, మణికంఠ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా రాంటెంకి మల్లేష్

నవతెలంగాణ - దహెగాం

తెలంగాణ మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా కొత్మీర్ గ్రామానికి చెందిన రాంటెంకి మల్లేష్‌ను నియమించినట్టు తెలంగాణ మాజీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైన మల్లేష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల హక్కులు, డిమాండ్ల సాధనకు కృషి చేస్తానన్నారు.

బీరప్ప ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించండి

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని బీరప్ప ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించాలని శనివారం ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి కురుమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు సర్పంచ్ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని పుస్పూర్ గ్రామంలో ఇటీవల ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా విడుదల చేయబడిన రూ.13 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలిత భోజన్న, సర్పంచ్‌ల సంఘం నర్సయ్య, ఎంపీటీసీ ముక్కాజి, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బండి ప్రశాంత్, నాయకులు భోజన్న, సాయిరెడ్డి, నర్సారెడ్డి, మోహన్‌రెడ్డి, పోతారెడ్డి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, వీడిసి సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్నర్ మీటింగ్ స్థలంపై భగ్గుమన్న విభేదాలు

- కాంగ్రెస్ పాదయాత్రలో సోదరుల మధ్య వైరం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన కార్నర్ మీటింగ్‌కు సంబంధించి స్థలం విషయంలో గ్రూపు విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం పాదయాత్ర భాగ్యనగర్ కాలనీ నుండి బయలుదేరి అంబేద్కర్‌చౌక్ వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రేమ్‌సాగర్‌రావు సూచనల మేరకు ప్రేమలో గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంలో రాథోడ్ గణేష్ నేతృత్వంలో కార్నర్ మీటింగ్ కోసం ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంలో పాదయాత్ర జిల్లా జైలు వద్దకు చేరుకోగానే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని గ్రూపు కార్నర్ మీటింగ్‌కు సంబంధించి తమకు సమాచారం లేదని, పార్టీ జిల్లా అధ్యక్షుడు మీటింగ్‌కు హాజరుకాడని, ఆయనను పాదయాత్ర నుండి తీసుకెళ్లడానికి కార్యకర్తలు ప్రయత్నం చేశారు. రాథోడ్ గణేష్ పాదయాత్రలో పాల్గొనకూడదని పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో ఇరు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. ఒక దశలో ఏఐసీసీ సభ్యుడు ప్రేమ్‌సాగర్‌రావు పాదయాత్ర నుండి పక్కకు జరిగి కార్నర్ మీటింగ్ స్థలం వద్దకు వచ్చి వేచి చూశారు. ఆయనకు సంబంధించిన కార్యకర్తలు వచ్చి తిరిగి పాదయాత్రలో పాల్గొనాలని కోరగా పాదయాత్రకు తిరిగి వెళ్లగా మరోసారి ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సీఎల్పీ నేత ఇరు గ్రూపులను సముదాయించడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మీటింగ్ స్థలం వద్దకు చేరుకోగానే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షున్ని సభాస్థలి వద్దకు తీసుకెళ్లడంతో గొడవ సద్దుమణిగింది. సభకు బట్టి విక్రమార్కతో పాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరయ్యారు.



ఉద్వేగానికి గురైన ప్రేమ్‌సాగర్‌రావు

కార్నర్ మీటింగ్ విషయంలో జరిగిన తోపులాటపై ఏఐసిసి సభ్యుడు ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ ఒకింత ఉద్వేగానికి గురై కంటతడి పెట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడ్డానని గుర్తు చేశారు. తాను 20సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడ్డ సమయంలో కార్యకర్తలుగా ఉన్నవారు ఈ రోజు తనను అవమానించారని, దీన్ని గుర్తుంచుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తానని హెచ్చరించారు. ఇదే సందర్భంలో కార్యకర్తలు ఏమనుకున్నా తాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలపడంతో పాటు అహర్నిశలు శ్రమించి నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగురవేస్తానని అన్నారు.

రాహుల్ గాంధీకి మద్దతుగా కాగడాల ర్యాలీ

రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ కుమురం భీం చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత విక్రమార్క ఇరు గ్రూపులను కలుపుకొనిపోయారు. అనంతరం అంబేద్కర్‌చౌక్ వద్ద మాట్లాడి బూరుగూడకు పాదయాత్ర బయల్దేరింది.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ఎజెండా

- పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ఎజెండా అని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం సోన్ మండల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. స్వరాష్ట్ర ఫలాలు కండ్ల ముందు కనబడుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ గా ఉందన్నారు. పల్లె, పట్టణం, తండాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటువేయడం అప్రజాస్వామికం..

రాహుల్ గాంధీపై పార్లమెంట్ అనర్హత వేటువేయడాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అప్రజాస్వామికమని ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని అన్నారు. కోర్టు తీర్పు ఇచ్చిన 24 గంటలలోపే ఈ నిర్ణయాన్ని ప్రకటించడం దారుణమని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రశ్నించే గొంతు నొక్కేందుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందని వెల్లడించారు. ఇవాళ రాహుల్ గాంధీ రేపు మరొకరిని ఇలానే చేస్తుందని అన్నారు. ఇలాంటి అమానుష చర్యలను పార్టీలకు అతీతంగా మనమందరం దీన్ని ఖండించాలని కోరారు. కార్యక్రమంలో సోన్ జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, నిర్మల్ ఎంపీపీ కొరిపల్లి రామేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటరామరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక రమణ, ఆత్మ చైర్మెన్ గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మొహినోద్దీన్, సర్పంచ్ వినోద్, నాయకులు నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, అల్లోల గౌతమ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచులకు, కార్యదర్శులకు సన్మానం



నవతెలంగాణ - జైనూర్

దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కారం 2013లో జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లోని పలు గ్రామ పంచాయతీలకు అవార్డు దక్కడంతో వారిని శనివారం కలెక్టరేట్ భవనంలో కలెక్టర్ బోర్కుడె హేమంత్ సహదేవరావు, జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ రాజేశం సన్మానించారు. జైనూర్ మండలానికి చెందిన మార్లావాయి సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్, కార్యదర్శి మనోజ్‌కుమార్, జంగాం గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్రం శ్యాంరావు, కార్యదర్శి చెన్న మధు, దుబ్బగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ మడావి భీంరావు, కార్యదర్శి సాగర్‌ను సన్మానించి మెమొంటోలను అందజేశారు. సిర్పూర్(యు) మండలంలోని పాముస్‌వాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెందూర్ నాగోరావు, కార్యదర్శి సోయం దేవ్‌రావు, మహగావ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పద్మ, కార్యదర్శి రాజన్న, లింగాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్‌కు శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేశారు. గ్రామ పంచాయతీలో చేపడుతున్న అభివృద్ధికి అందరు సహకరించి మంచి పేరు తీసుకొచ్చినందుకు అభినందించారు. కార్యక్రమంలో జైనూర్ ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై కక్ష సాధింపు మానుకోవాలి



నవతెలంగాణ-లక్సెట్టిపేట్

రాహుల్ గాంధీపై బీజేపీ కక్ష సాధింపు పనులు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి విధించిన జైలు శిక్షకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట శనివారం నిరసన దీక్ష చేశారు. మున్సిపాలిటీ, మండల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా ఇవాళ రాహుల్ గాంధీజైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీలపై ఈడీ, సిబిఐ దాడలు చేయించడం ద్వారా దేశంలో ఎమర్జెన్సీ పాలన సాగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండీ ఆరీఫ్, మున్సిపాలి ఫ్లోర్ లీడర్ చెళ్ల నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమల రాజు, డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్, ఎంపీపీ అన్నం చిన్నన్న- మంగ, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ గుత్తికొండ శ్రీధర్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే పోషకాభివృద్ధి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పోషకాహార లోపాలను సరిదిద్దేందుకు చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని పోషకాహార లోపంతో బాధపడే బాలబాలికలు తప్పనిసరిగా చిరుధాన్యాలనే ఆహారంగా తీసుకోవాలని అప్పుడే వారు ఆరోగ్యంగా ఉంటారని స్త్రీ శిశుసంక్షేమ శాఖ సూపర్‌వైజర్ గౌరీ రాణి అన్నారు. శనివారం పోషణ పక్షోత్సవాల్లో భాగంగా పట్టణంలోని విద్యానగర్ 2వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 3 వరకు ఈ వారోత్సవాల కొనసాగుతాయని ప్రతి ఒక్కరికి చిరుధాన్యాల సాగు వాటి ఉపయోగాలు తదితర అంశాలను అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలకు, గర్భిణీలకు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ లలిత, సుందరి, రాధిక, మనిషా, ధనలక్ష్మి, కళావతి, అపర్ణలు మాట్లాడుతూ గర్భిణీలు ఆహార నియమాలు పాటించాలని ఆకుకూరలు, కోడిగుడ్లు, ఐరన్‌కు సంబంధించిన ఆహార పదార్థాలను భుజించాలని వివరించారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలబాలికలు పాల్గొన్నారు.

ఆర్కే-న్యూటెక్ గనిపై సెల్ఫ్ రెస్క్యూవర్క్‌పై అవగాహన

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిపై భూగర్భ గనుల్లో విష వాయువు వెలువడినప్పుడు తమను తాము రక్షించుకొనేందుకు వినియోగించే సెల్ఫ్ రెస్క్యూవర్క్‌పై అవగాహన కల్పించారు. శనివారం ఆర్కే-న్యూటెక్ గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రెస్క్యూ ఇన్‌ఛార్జి రామ్మోహన్, గని ఎసీఎం ఇ.స్వామిరాజు ఉద్యోగులకు అవగాహన కల్పించారు. భూగర్భ గనుల్లో విష వాయువు వెలువడినప్పుడు ఉద్యోగులు తప్పకుండా వ్యక్తిగత భద్రత పరికరం (సెల్ఫ్ రెస్క్యూవర్)ను తప్పకుండా వినియోగించాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు తొందరపాటుతో కాకుండా ప్రశాంతంగా వినియోగించాలని తెలిపారు. ప్రతి ఉద్యోగికి సెల్ఫ్ రెస్క్యూవర్‌పై పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ఖర్చుకు వెనుకాడకుండా ఉద్యోగుల రక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉద్యోగులందరూ విధి నిర్వహణలో సరైన రక్షణ పరికరాలు ధరించాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ ప్రమాదరహిత సింగరేణిగా పేరుతేవాలన్నారు. కార్యక్రమంలో గని ఇన్‌ఛార్జి రక్షణాధికారి శంకర్, సీనియర్ సంక్షేమాధికారి పాల్ సృజన్, ఫిట్ ఇంజినీర్ రాజగోపాలచారి, ఇంజినీర్ కృష్ణ, సర్వే అధికారి పిచ్చేశ్వర్‌రావు, జేఓ స్టాన్లీ జోన్స్, అండర్ మేనేజర్లు మిట్టపల్లి శ్రీనివాస్, పరమేశ్వర్‌రావు, సూపర్‌వైజర్లు తిరుపతిరెడ్డి, కరుణాకర్ రాజు, వెంకటేశం, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టిక ఆహారం తప్పనిసరి

జన్నారం: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు సమతుల్యమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మా అన్నారు. శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రాంపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో, చిరుధాన్యాలపై సమతుల్యమైన ఆహారంపై గర్భిణులు, బాలింతలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా ఉంటారన్నారు. పౌష్టికమైన ఆహారం తీసుకున్నట్లయితే పిల్లల్లో ఎదుగుదల మానసిక, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ పోషణ పక్వాడ కార్యక్రమం మార్చి 20 నుంచి ఏప్రిల్ మూడవ తేదీ వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలుగునూరి సులోచనరవి, అంగన్‌వాడీ టీచర్స్ సంధ్య సుశీల పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను సాగనివ్వం

- ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్



నవతెలంగాణ-తలమడుగు

బీజేపీ కుట్రలను సాగనివ్వమని ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కజ్జర్ల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా హజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను, నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తూ, దొడ్డి దారిన పరిపాలించాలని ఉద్దేశంతో బలవంతపు దాడులు చేస్తున్నప్పటికీ బీజేపీ కుట్రలను సాగనివ్వమని అన్నారు. వందమంది అమిత్‌షాలు, బండి సంజయ్‌లు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారి మాటలు నమ్మరని తెలిపారు. కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు నిలిపి వేసినప్పటికీ బంగారు తెలంగాణ సాధించే దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్‌ను లొంగదీసుకునేందుకు అక్రమంగా ఈడీ దాడులు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను దోచుకుని విదేశాలకు వెళ్లిన వారిని కాపాడుతుందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట వెంకటేష్, దేవారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎస్సీ, ఎస్టీ మహిళ అధ్యక్షురాలు సోంబాయి, నారాయణరెడ్డి, రాజారాం, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేడియోగ్రఫీ పరికరం ప్రారంభం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో అధునాతన రేడియోగ్రఫీ షుగర్ వ్యాధిగ్రస్తుల కోసం హెచ్‌బీఏ-1సీ పరికరాన్ని శనివారం మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతకే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే ఏరియా ఆస్పత్రిలో సుమారు రూ.16 లక్షల వ్యయంతో ఎక్స్ రేకు సంబంధించిన రేడియోగ్రఫీ పరికరం ప్రారంభించామని తెలిపారు. ఎముకలకు సంబంధించిన విషయాలే కాకుండా ఊపిరితిత్తులకు సంబంధించిన విషయాలను క్షణాలలో ఈ పరికారంతో తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాన్ని సింగరేణి కార్మికులు, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ టీబీజీకేఎస్ నాయకులు శంకర్‌రావు, ఎస్ఓటూ జీఎం ఓదేలు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీవైసీఎంఓ డాక్టర్ ఉష పాల్గొన్నారు.

పిల్లలతో సందడి చేసిన జబర్దస్త్ కమెడియన్

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం బాలికలకు నిర్మల్ కళాజాత బృందంచే జీవితంలో ఎదురయ్యే సవాళ్లు, అంతర్జాలం మోసాలు, మహిళా చట్టాలు, మూఢనమ్మకాలు, తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం, పాఠశాల ప్రిన్సిపల్ అనసూయ మాట్లాడుతూ నేటి అత్యాధునిక పోటీ ప్రపంచంలో బాలికలు విద్య, వైద్యం, క్రీడా, తదితర రంగాల్లో ముందుకెళ్లాలని అన్నారు. అనుకోని సందర్భాలలో సమస్యలు తలెత్తినట్లయితే ఆ ప్రమాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే సమయస్ఫూర్తి, హెల్ప్ లైన్ నంబర్స్, చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తమ తమ గ్రామాలలో చుట్టుపక్కల వారికి, బంధువులకు, అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. బాలికలకు ప్రత్యక్షంగా వినోదం రూపంలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా జబర్దస్త్ కమెడియన్ జితేందర్ మాట్లాడుతూ తాను పుట్టిన జిల్లాలోని పిల్లలకు వినోదాన్ని పంచివ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సింగర్ లక్ష్మణ్, నాగరాజు చేసిన మిమిక్రీ, ఆలపించిన పాటలు విద్యార్థులను ఎంతగానో అలరించాయి.

నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్రం భీంరావ్, వైస్ చైర్మన్‌గా మడావి చంద్రకాంత్, ఆత్రం తులసిరాం, మేస్రం మోతీరాం, సిడం. సంతోష్, ప్రవీణ్, మడావి జైతు, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శులుగా గెడం రవి, ఆత్రం గంగారాం, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శులుగా కనక రాజేందర్, చిక్రం సోము, పెందూర్ సీతారాం, జిల్లా ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శులుగా దుర్వా యాదవ్ రావ్, కోట్నాక్. గణేష్, గుడిహత్నూర్ మండల ఎస్టీ సెల్ చైర్మెన్‌గా రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మెన్ ఆనంద్ ఉన్నారు.

డిప్యూటేషన్‌పై కలెక్టరేట్‌కు డీపీఆర్వో మహిళా సిబ్బంది

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ డీపీఆర్వో కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ సిబ్బందిని డీపీఆర్వో మానసికంగా వేధిస్తున్నారని ఇటీవల ఆ సిబ్బంది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే డీపీఆర్వో కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయంలో పనిచేయాలని డిప్యూటేషన్ కింద వారిని తీసుకున్నట్లు శనివారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా డీపీఆర్వోపై చర్యలు తీసుకోకుండా సిబ్బందిపై వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది. అలాగే బాధితులను సైతం కలెక్టర్ ఎలాంటి విచారణ జరపకుండా తమరిని వేరే కార్యాలయనికి మార్చారని సిబ్బంది వాపోయారు.